
# నవభూమి

## జిల్లా అనుబంధం

30 అక్టోబర్,2024 బుధవారం పేజిలు:12

www.epaper.navabhoomi.in



# పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జిల్లా వ్యాప్తంగా 9 కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు:మంత్రి

**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 29 :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం గోల్ తాండ లోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో సిసిఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా పత్తి రైతులకు ఎంతో నష్టం వాటిల్లిందని అన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల్లో పత్తి పండించగా, 18 నుండి 20 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉండాలన్నారు. 9



కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో సిసిఐ కొనుగోలు ఏర్పాటుచేసి, మద్దతు ధరకు రైతుల నుండి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల 8 నుండి 12 శాతం వరకు తేమ ఉన్న పత్తి కి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, తేమ శాతం ఉన్న రైతు నుండి అర కిలో తరుగు రూపేణా కట్ చేసిన ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదోడి ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో ఏ రైతుకు ఇబ్బంది కల్గవద్దని విప్లవాత్మక చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు, ఇంకనూ 13 వేల కోట్ల రుణమాఫీ రాబోయే డిశంబర్ లోగా పూర్తి చేతామని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ చేస్తామని మంత్రి అన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికి దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని వచ్చే నెల 1, 2 తేదీల్లో ప్రారంభించనున్నట్లు, మొదటి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు, విడతల వారిగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి అన్నారు. రైతులు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాలుకు 5 వందల



బోనస్ అదనంగా చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ధాన్యం లో తేమ శాతం నిబంధనల మేరకు వచ్చేలా ఒకట్రెండు రోజులు ఇంటివద్దనే ఆరబెట్టి తీసుకురావాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్ ఉంటుందని, ఏ ఇబ్బంది, ఫిర్యాదు ఉన్న ఆ నెంబర్ కి ఫోన్ చేయాలని, అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపడతారని మంత్రి అన్నారు. అంతకుముందు మంత్రి తిరుమలాయపాలెం మండలం బీరోలు పెద్ద చెరువు కు రూ. 3 కోట్లతో చేపట్టనున్న చెరువు ఆధునికీకరణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా చేపట్టనున్న



పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్క్ ఆర్డర్ ప్రకారం పనుల నాణ్యత లో రాజీ లేకుండా, అగ్రిమెంట్ తేదీ లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ సిలార్ సాహెబ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలి

8



# రూ.3 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు

- కొత్తగూడెం మెడికల్ కళాశాల ఏవో జూనియర్ అసిస్టెంట్





**కొత్తగూడెం అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో ఏసీబీ దాడుల పరంపర కొనసాగుతుంది. అయినా అవినీతి అధికారులు ఆగడం లేదు. కొత్తగూడెం,పాల్వంచ పై ఏసీబీ ప్రత్యేక దృష్టి సారించింది. కొత్తగూడెం మెడికల్ కళాశాలలో రూ.3 లక్షలు లంచం తీసుకుంటు కళాశాల ఏఓ ఖలీల్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ మంగళవారం ఏసీబీ కి పట్టుబడ్డారు.

49 ఔట్సోర్సింగ్ ఉద్యోగుల 6 నెలల జీతాలు బిల్లు చేసేందుకు మెడికల్ కళాశాల ఏవో ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, ఏజెన్సీని 15 లక్షలు లంచం డిమాండ్ చేశారని, అంత ఇవ్వలేమని ఏడు లక్షల కి బేరం కుదుర్చుకున్నారని ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ తెలిపారు. రూ.7 లక్షల్లో భాగంగా మెడికల్ కళాశాలలో ఖలీలుల్లామూడు లక్షలు లంచం తీసుకుంటుండగా ఎసిబి డీఎస్పీ వై రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కాగా గతంలో ఏజెన్సీ వాళ్ళు ఉన్నతాధికారులను కలిస్తే రెండున్నర నెలల జీతాలే బిల్లు చేశారని, సమాచారం 49 మంది ఉద్యోగుల్లో 23 మంది అర్హత లేదని చెప్పినట్టు సమాచారం. దీంతో ఏజెన్సీ నిర్వాహకులతో బేరం కుదుర్చుకొని 49 మందికి మిగిలిన నెలల జీతం చెల్లించేందుకు. 23 మంది ని తిరిగి చేర్చుకుని జీతం ఇచ్చేందుకు ఈ లంచం డిమాండ్ చేశారు. అర్హత లేనప్పుడు ఎలా జాయిన్ చేసుకున్నారని సందేహం వ్యక్తం అవుతోంది. అర్హత లేదని చెప్పి మళ్ళీ వారికి జీతాలు ఎలా చెల్లిస్తున్నారనేది అంత చిక్కకుండా ఉంది. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వైరమేష్ మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని మీ వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ ఆశ్రయించినంత మాత్రాన మీ పని జరగదు అనుకోవద్దని సక్రమమైతే ఆ పని ఎసిబి చేస్తుందన్నారు ఏసీబీ యాక్టివ్ గా పనిచేస్తుందన్నారు.

## విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి: మంత్రి

తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ

7



# మధిర నియోజకవర్గానికి నిధుల వరద

## పారిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- 26 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు పనులకు శంకు స్థాపన
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు





**బోనకల్, నవభూమి, అక్టోబర్ 29:** మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు వేల కోట్ల రూపాయల నిధులతో పలు పనులను శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపనలు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రావినూతల నుంచి పొద్దుటూరు వరకు రోడ్లు, భవనాల శాఖచే 11 కిలోమీటర్ల రహదారి విస్తరణ, పటిష్ట పనులు 26 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. బోనకల్ మండలం రావినూతల గ్రామంలో పర్యటించి ఎం.డి.ఆర్. ప్లాన్ నిధులు 26 కోట్ల అంచనా వ్యయంతో రావినూతల నుండి ప్రొద్దుటూరు వరకు ఆర్ అండ్ బి రహదారి కి.మీ. 0/0 నుండి 11/0 వరకు చేపట్టిన పటిష్ట, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ...... నియోజకవర్గంలోని పలు మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు 26 కోట్లతో చేపట్టిన రెండు లైన్ల రోడ్డు విస్తరణ, పటిష్ట పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, బోనకల్ తహసీల్దార్ ఏ. పున్నంచందర్, ఎంపీడీఓ రమాదేవి, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదువుతూ మంచి ఫలితాలు సాధించాలి!

- విద్యార్థులతో ప్రవాస భారతీయులు



**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** విద్యార్థులు చదువులో రాణిస్తు, కన్నవారి కలలు నెరవేర్చాలని ప్రవాస భారతీయులు విద్యార్థులకు హితబోధ చేశారు . క్రమశిక్షణ తో పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని అమెరికా లోని డల్లాస్ లో ఉంటున్న ప్రవాస భారతీయులు బత్తుల నరేష్ కుమార్, కొల్లి రాము ఆకాంక్షించారు.

వీరిరువురు అశ్వాపురం మండలం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సుమారు లక్షన్నర రూపాయల విలువ చేసే ఫర్నిచర్ ను బహుకరించారు. ఈ సందర్భం గా మంగళవారం పదో తరగతి విద్యార్థులతో ప్రవాస భారతీయులు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. అధ్యాపకులు, పాఠశాల ఎస్ఎంసి సభ్యులతో పర్చువల్ మాట్లాడారు. తాము ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే తర్ఫీదు పొందిన ఉపాధ్యాయలు ఉంటారని అన్నారు. వారి బోధనను ఏకాగ్రతతో అర్థం చేసుకుంటే సునాయసంగా పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించ వచ్చునని పేర్కొన్నారు. ఇష్టపడి చదువు కుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని వారు తెలిపారు. పాఠశాల అధ్యాపకుల విజ్ఞప్తి మేరకు పాఠశాల కు అవసరమైన ఫర్నీచర్ నరేష్ కుమార్. కొల్లి రాము పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు బత్తుల కృష్ణ మూర్తి ద్వారా అందజేశారు. పాఠశాల లో కొంత ఫర్నిచర్ అవసరం ఉందనే విషయాన్ని బత్తుల కృష్ణమూర్తి ప్రవాస భారతీయుల దృష్టి కి తీసుకెళ్ళారు. ఇందుకు స్పందించిన వారు సుమారు 1.5 లక్షల రూపాయల విలువైన టేబుల్స్, కుర్చీలు పాఠశాలకు అందజేశారు. అంతేకాక పాఠశాలలోనీ 200 మంది విద్యార్థులకు మరో లక్ష రూపాయలతో యూనిఫామ్ దుస్తులు, షూస్ అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన 10వ తరగతి విద్యార్థులు, అధ్యాపకులు, ఎస్ఎంసి సభ్యులు ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కొండవీటి గోపివర ప్రసాద్, ఉపాధ్యాయులు బత్తుల కృష్ణమూర్తి, జి. వీరభద్రమ్, శ్రీనివాస్, వీరయ్య, శ్రీనివాస రెడ్డి, శ్రీను, చిట్టి బాబు,స్వాతి, అనురాధ, పుష్ప, సారమ్మ, ఉషశ్రీ , ఎస్ ఎం సి కమిటి సభ్యులు కమటం వెంకన్న, భద్రాచలం కు చెందిన ప్రముఖులు తాళ్ళపల్లి రమేష్ గౌడ్, ఆకుల సత్యనారాయణ, దంతులూరి రామ రాజు, చారుగుల్ల గిరి, సోముల గిరిప్రసాద్ పాల్గొన్నారు.



# 37వ డివిజన్లో బిజెపి సభ్యత్వ నమోదు



**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 29:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని 37వ డివిజన్ లో 222,223 బూతుల యందు, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వాలను నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి వీరభద్ర మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పరితీరు వల్ల ప్రజలు బిజెపిలో చేరటానికి ఆకర్షితులు అవుతున్నారని, ఇంకా పది కాలాలపాటు ప్రధాని నరేంద్ర మోడీ కొనసాగితే దేశం ప్రపంచం లోనే మొదటి స్థానానికి చేరుతుందని అవినీతి లేని, మచ్చలేని నాయకుడు మన ప్రధాని అని, రానున్న ఎన్నికలలో తెలంగాణలో కూడా బిజెపి గెలుపు బాట వేయటానికి ఈ సభ్యత్వలె నమోదు ఉపయోగపడుతుందని, ప్రజలను కోరుతూ సభ్యత్వాలను విస్తృతంగా చేయటం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమములో భారతీయ జనతా పార్టీ నాయకులు పసుమర్తి సంతోష్, గుర్రాల నాగేందర్, పొట్టి ముత్తి జనార్ధన్, సోడే ధర్మేందర్, ధారా శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కబడ్డీ జట్టులో నయాబజార్ కళాశాల విద్యార్థి



**ఖమ్మంనగరం, నవభూమి, అక్టోబర్29:** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకుగాను ఖమ్మం జిల్లా జట్టులో నయాబజారు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి బి. గౌతమ్ ఎంపికయ్యాడు. ఈనెల 27న సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన టీం ఎంపికల్లో అత్యంత ప్రతిభ కనపరచిన ఈ విద్యార్థి వచ్చేనెల 3 నుంచి 5 వరకు మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లా జట్టు తరపున ఆడాల్సి ఉంటుంది. జిల్లా జట్టులో ప్రాతినిధ్యం పొందిన గౌతమ్ ను ఆధ్యాపకులు, ప్రిన్సిపాల్ కె.ఎస్. రామారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు జి. వెంకటేశ్వర్లు పలువురు అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో ట్రాటీ ఆటోను ఢీ కొట్టిన లారీ.. పల్టీ కొట్టిన ఆటో..డ్రైవర్‌కు గాయాలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 29, (నవభూమి)** ఆటో ట్రాలీని లారీని ఢీకొట్టిన సంఘటనలో డ్రైవర్ కి గాయాలు కాగా ఆటో ట్రాలి పల్టీ కొట్టింది. వివరాల్లోకెళ్తే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ హైదర్ షాకోట్ వద్ద మంగళవారం ప్రధాన రహదారి ఆర్మీ పబ్లిక్ స్కూల్ వద్ద అటుగా వెళ్తున్న ట్రాలీ ఆటోను వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొట్టడంతో డ్రైవర్ కి స్వల్ప గాయాలు కాగా ఆటో పల్టీ కొట్టిందిట్రాలీ ఆటోలో ఉన్న మురమురాలని కింద పడడంతో భారీగా ట్రాఫిక్ జాం ఇయ్యింది. దీంతో లారీ డ్రైవర్ పారిపోతుండగా స్థానికులు పట్టుకొని నార్సింగ్ పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించినట్లు తెలిపారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

■ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క





**కొత్తగూడెం అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ ఉంటుందని, సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. మంగళవారం సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. ఈ సమావేశంలో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామన్నారు.

ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పి, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10 శాతం ఇళ్ల ను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సర్వే కు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే ప్రగతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.

సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టికర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.సిద్దిపేట నుంచి పాల్గొన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు. నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికే స్టిక్కర్ అంటించాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు.మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం చేపట్టాలన్నారు. రేపు ఉదయం 9 గంటలకు తాసిల్దార్లు, ఎన్యుమరే టర్లు, ఎంపీడీవోలకు మరియు సర్వే సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సర్వే సిబ్బందికి అవసరమైన శిక్షణ సామాగ్రి పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

## కేజీబీవీల్లో సమస్యలెన్నో...!

**మంచిర్యాల, అక్టోబరు 29 నవభూమి ప్రతినిధి:** కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు) సమస్యలతో సతమతమవుతున్నాయి. అరకొర సౌకర్యాలతో అటు సిబ్బందికి, విద్యార్థినులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉద్యోగులు, ఉపాధ్యాయినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అరకొర వేతనాలతో సిబ్బంది వెట్టి చాకిరీకి గురవుతున్నారు. పనికి తగ్గ వేతనం వీరికి అందడం లేదు. మరోవైపు హాస్టళ్లకు కేర్‌టేకర్ల, నైట్ వాచ్ ఉమన్లు లేక తమకు రక్షణ కరువుతోందనే ఆందోళన విద్యార్థినుల్లో వ్యక్తమవుతోంది.

సమస్యలతో సతమతం– కేజీబీవీల్లోని ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు సమస్యలను ఎవరికీ చెప్పుకోలేక సతమతమవుతున్నారు. స్పెషల్ అధికారి, సీఆర్టీ సహ కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బంది అంతా చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్‌ఓలకు జీతం రూ.33 వేలు కాగా సీఆర్టీలకు రూ.26 వేలు అందుతోంది. సీఆర్టీలకు రూ.19,500, అకౌంటెంట్లకు రూ.14,300, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.7,800 ఇస్తున్నారు. ఏఎన్ఎంలు, నైట్ వాచ్ వుమన్లు, డే వాచ్ వుమన్లు, స్వీపర్లు, స్కావెంజర్లు.. ఇలా అందరికీ పనికి తగిన వేతనం ఇవ్వడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది. వేధిస్తున్న సిబ్బంది కొరత– జిల్లాలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో కొన్నింటిలో సరిపడా కేర్‌టేకర్లు, నైట్ వాచ్ ఉమన్లు లేక విద్యార్థినులకు భద్రత లేకుండా పోతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మంచిర్యాల జిల్లాలో 18 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఉన్నాయి. మొత్తం 4499 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు.

వాటిలో ప్రస్తుతం 405 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. బోధన సిబ్బంది (టీచర్లు) 200 మంది, బోధనేతర సిబ్బంది 205 మంది పని చేస్తున్నారు.ఆయా విద్యాలయాల్లో సిబ్బంది కొరత ఇంకా ఉంది. 10 మంది వరకు టీచర్లు, అంతకు రెట్టింపు సంఖ్యలో ఇతర ఉద్యోగుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

## క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

■ జిల్లా ట్రెజరీ అధికారి నరసింహం



**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 29:** క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి సేవా భావంతో మెలగాలని జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు ఎస్వీఎస్ నరసింహం కోరారు. జనగాం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాతంగి శ్రీపతికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందించిన రూ. 20వేల ఆర్థిక సాయం చెక్కును నరసింహం విద్యార్థికి అందజేశారు. నేలకొండపల్లి మండలం సుర్దేపల్లికి చెందిన దళిత కుటుంబానికి చెందిన మాతంగి వెంకటేశ్వర్లు, సుశీల దంపతులు నిరుపేదలు. రెక్కాడితే కాని డొక్కాడని ఈ కుటుంబానికి చెందిన శ్రీపతి చదువులో ముందు వరుసలో ఉండడంతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు పొందడంతో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ను ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరారు. తల్లిదండ్రుల కోరిక మేరకు ట్రస్టు వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరసింహం మాట్లాడుతూ విద్యార్థినకు సంబంధించి అందించే సాయం అత్యంత, అమూల్యమైందని అది ఎన్నో జీవితాలకు మార్గం చూపుతుందన్నారు. విద్యాభ్యాసనకు ఆర్థిక పరిస్థితులు అడ్డుకాకూడదని పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమన్నారు. ట్రస్టు మరింత పురోగమించి భవిష్యత్తులో సేవా రంగంలో రాణించాలని నరసింహం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ తమ మనవరాలు కుంచకూరి పోశ్యసాయి జన్మదిన సందర్భంగా ఒక మెడికల్ విద్యార్థికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని దీనికి పోశ్య సాయి తల్లిదండ్రులు కుంచకూరి సతీష్, ఝాన్సీకుమారిలు దన్నుగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి కెవిడి సాగర్, పింఛన్ల సంఘం జిల్లా నాయకులు కృష్ణమూర్తి, కె. వెంకటేశ్వర్లు, ఎస్. పూర్ణచంద్రరావు, ట్రెజరీ సిబ్బంది ప్రసన్న, విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జియో పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల








**పాల్వంచ టౌన్ అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** జియో సంస్థ తమ నిర్వహణలో ఉన్న పెట్రోల్ బంకలలో 1 లీటర్ పెట్రోల్ కు 3 రూపాయలు తగ్గించి విక్రయిస్తున్నారని, వారి సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ లోని జియో బి పి మొబైలిటీలో మంగళవారం నుండి నవంబర్ 19 తేదీ వరకు పెట్రోల్ ధర ను లీటర్ కు 3 రూపాయలు తగ్గించునున్నది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ రాయితీ ఉండనున్నది. మొదటి రోజు తగ్గింపు ధరల విక్రయాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జియో చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జియో పెట్రోల్ బంక్ మేనేజర్ సంజీవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వరరావు, ఉండేటి శాంతి వర్ధన్, అజిత్, పెట్రోల్ బంక్ సిబ్బంది నాగరాజు, కిరణ్ కుమార్, గోపాల స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి సిపిఎం కార్యదర్శిగా గుంటి లక్ష్మణ్ ఏకగ్రీవం: పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ప్రకటించిన అగ్రనేతలు

**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి మండల సిపిఎం పార్టీ కార్యదర్శిగా నేరేడ్మెట్ ప్రాంతానికి చెందిన గుంటి లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నేరేడ్మెట్ లోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన సిపిఎం మల్కాజిగిరి మండల మహాసభలో పార్టీ అగ్రనేతలు గుంటి లక్ష్మణ్ పేరును కార్యదర్శి పదవికి పార్టీ శ్రేణులు హర్షధ్వనుల మధ్య ప్రకటించారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన లక్ష్మణ్ కు ఎట్టకేలకు పార్టీలో సముచిత స్థానం లభించినట్లు అయిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన మల్కాజిగిరి సిపిఎం కార్యదర్శి గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ తాను పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తానని , ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతామని ఆయన స్పష్టం చేశారు.

## జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యం

- జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకెళ్తాం
- వారం రోజుల వ్యవధిలో సభ్యత్వాల జారీ పక్రియను పూర్తి చేయాలి
- ఏకతాటిపైకి వచ్చిన 3 జర్నలిస్టు యూనియన్ల సంయుక్త ప్రకటన

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 29:** ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులందరికి వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యమని, ఈ లక్ష్యసాధన కోసం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకు సాగాలని మంగళవారం ఖమ్మం నగరంలో జరిగిన మూడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ల సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇప్పటికే ఇళ్ళ స్థలాల పక్రియ అలస్యం అయ్యిందని ,దీపావళీ అనంతరం ఈ పక్రియ మరింత వేగిరపర్చేందుకు మూడు యూనియన్లు స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి సంపూర్ణ సహకారం అందించాలని నిర్ణయం తీసుకుంది. పదవులు ముఖ్యం కాదు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కడమే తక్షణ కర్తవ్యంగా ముందుకు సాగాలని సమావేశం అభిప్రాయపడింది. ఖమ్మం నగరంలో టి ఎన్ జివో కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశానికి ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు. సుధీర్ఘ చర్చల అనంతరం అర్హులైన జర్నలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు దక్కేందుకు హౌజింగ్ సోసైటితో కలిసి కార్యచరణలోకి దిగాలని సమావేశం అభిప్రాయపడింది. ఇందుకుగాను జిల్లాకు చెందిన డిప్యూటి ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ తోపాటు రాష్ట్ర రెవెన్యూ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులను, జిల్లా కలెక్టర్ ను, సంబంధిత అధికారులను మూడు జర్నలిస్ట్ సంఘాల కు చెందిన 9మంది మంది స్టిరింగ్ కమిటి సభ్యులు ,హౌజింగ్ సోసైటి బాధ్యులు ఉమ్మడిగా కలిసి జర్నలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు అందేవిధంగా విన్నతిపత్రాన్ని అందజేసి వారి సంపూర్ణ సహకారాన్ని కోరాలని తీర్మానం చేశారు. అక్రిడేషన్ కలిగిఉండి సొసైటి నిర్ణయించిన కాలపరిమితి ఉన్నవారికే హౌజింగ్ సోసైటిలో సభ్యత్వాల రశీదులు ఇవ్వాలని నిర్ణయించాయి. రానున్న వారం రోజుల వ్యవధిలోనే సభ్యత్వాల రశీదుల జారీ పక్రియను పూర్తి చేయాలని మూడు యూనియన్ల ప్రతినిధులు అభిప్రయపడ్డారు. ఇందుకుగాను నవంబర్ 2న మూడు జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన సమన్వయ కమిటి సభ్యులు సొసైటి డైరెక్టర్లతో సమావేశం కావాలని నిర్ణయించాయి. మూడు యూనియన్లతో ఏర్పాటైన సమన్వయ కమిటి సలహాలు, సూచనలను సొసైటి గౌరవించాలని కూడా తీర్మాణం చేయడం జరిగింది. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) తరుపున ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర ఎలక్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకులు నర్వనేని వెంకట్రావ్, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శి చిర్రా రవి, జిల్లా నాయకులు బి.ఉదయ్ కుమార్ ,టియుజెఎఫ్ (ఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్యూబాకు అండగా నిలుద్దాం - అమెరికా కుట్రను తిప్పికొడదాం



**కొత్తగూడెం అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** సీఐటీయూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా క్యూబా సంఘీభావ ప్రదర్శన సభ ను సింగరేణి కార్మికుల అడ్డాలు, హెడ్ ఆఫీస్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మందా నరసింహ రావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి అమెరికా నిర్బంధంలో క్యూబా ఉందని మానవ హక్కుల ఉల్లంఘన కార్మికుల హక్కుల కాలరాస్తూ, చట్ట వ్యతిరేక కార్మిక కార్యకలాపాలు ఐక్యరాజ్యసమితి విధానాలకు వ్యతిరేకంగా అన్ని దేశాలను శాసించి, ఏక ఛత్రాధిపత్యం వహించే విధంగా అమెరికా చేస్తున్న దుర్మార్గాలకు ఎదుర్కొని నిలబడిన క్యూబా దేశాన్ని రక్షించుకోవాలన్నారు. అక్కడి వామపక్ష ప్రభుత్వాన్ని కాపాడుకుంటూ అండగా నిలబడాలని ఆయన అన్నారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఆటంకాలు ఏర్పరుస్తూ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ కమ్యూనిస్టు పాలననే లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అక్కడి వామపక్ష నేతలపై అనేక దాడులను చేస్తూ నిర్బంధాలకు గురి చేస్తూ ఉన్నప్పటికీ క కార్మిక హక్కులు కాపాడుతూ కమ్యూనిస్టు భావజాలాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్న క్యూబాకు సంఘీభావం తెలపాలని ప్రతి కార్మికుడికి చైతన్యపరిచి అమెరికా చేస్తున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు పట్టణ కన్వీనర్ డి వీరన్న, శురం ఐలయ్య, భూక్యా రమేష్, భాస్కర్, సక్రం, ప్రభాకర, కిషన్, సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## కుటీర పరిశ్రమను పరిశీలించిన ఐటీడీఏ పీఓ



**టేకులపల్లి అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి పై చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని, వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, కానీ మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలంలోని బోడు గ్రామంలో నెలకొల్పిన సఖి నాప్కిన్ యూనిట్ ను నిరుద్యోగులైన గిరిజనులు ఆరుగురు యువతులు తొమ్మిది లక్షల 90 వేల సబ్సిడీతో 16 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన నాప్కేన్ యూనిట్ ను ఆయన పరిశీలించారు. యూనిట్ కాస్ట్, మిషనరీ నాప్కేన్ల తయారీ గురించి మహిళలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 16 లక్షల కాస్ట్ తో సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన నాప్కేన్లను మహిళా గ్రూపుల ద్వారా అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ ఏర్పాటుకు 16 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 9, 90,000 సబ్సిడీ మరియు లక్ష 65,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 4,95,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని మహిళలు పిఓకి తెలిపారు. నిరుద్యోగులైన గిరిజన యువతులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, ఇక్కడ తయారు చేస్తున్న నాప్కెన్లు గ్రామాలలోని అన్ని గ్రామ సమైక్య సమావేశాలలో మండల సమైక్య సమావేశాలలో తప్పనిసరిగా మహిళలకు అవగాహన కల్పించి అన్ని గ్రామాలలో కొనుగోలు చేసే విధంగా చూడాలని అన్నారు. అలాగే ప్రతి గ్రామంలో కిరాణా షాపులలో కూడా సరఫరా చేసి మహిళలు మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చిన్న తరహా పరిశ్రమను వృద్ధిలోకి తీసుకొచ్చి లాభాల బాటలో నడిచేలా చూడాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ జేడీఎం హరికృష్ణ, ఐకెపి ఎపిఎం రవికుమార్, బాణావత్ పుల్లమ్మ, మాలోత్ కరుణ, గౌస్య, చిట్టెమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా, కబరస్థాన్ నూతన అధ్యక్షుడు ఫహీం దాదాకి సన్మానం



**కొత్తగూడెం అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి** రామవరంలోని ఐదు మసీదుల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఫహీమ్ దాదా ని ఖబిరిస్తాన్ మరియు ఈద్గా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా మదీనా మస్జిద్ సదర్ ఉస్మాన్ వారి మస్జిద్ కమిటీ మంగళవారం అధ్వర్యంలో ఫహీమ్ దాదా ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థిగా ఉన్నప్పటి నుండి విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర వహించాడని, కుల మతాలకు అతీతంగా రామవరం ప్రజలకు సేవలందిస్తూ వారి గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని పొందాడని, ఇప్పుడు కబరిస్తాన్ మరియు ఈద్గా అధ్యక్షులుగా ఐదు మసీదుల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం మైనారిటీ నాయకులు గౌస్, షఫీ, ఖయ్యూమ్, అంకుష్, గులాం అసద్, షమ్మి ఉద్దీన్, అహమద్ పాషా, యాకూబ్ పాషా, అలీమ్, మగ్బుల్ పాషా, దస్తగిర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆయుర్వేద దినోత్సవం



**టేకులపల్లి అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి :** ప్రపంచానికి మొట్టమొదటిగా ఆయుర్వేదాన్ని, ప్రాచీన వైద్య విధానాన్ని అందించిన వ్యక్తి దివ్య వైద్యుడు ధన్వంతరి జయంతి సందర్భంగా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 29వ తారీకున జాతీయ ఆయుర్వేద దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆయుష్ విభాగం వైద్యాధికారిణి డాక్టర్ గడిపల్లి విజయశ్రీ ఆధ్వర్యంలో వైద్య బృందం మంగళవారం టేకులపల్లిలోని ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఆయుర్వేదిక వైద్య విధాన ప్రాశస్త్యం గురించి అవగాహన కల్పించడంతో పాటు వైద్య శిబిరం నిర్వహించారు. 5,000 సంవత్సరాల కంటే ముందరే కనుక్కున్న ఈ ఆయుర్వేదిక వైద్య విధానం భారతీయుల అమూల్యమైన సొత్తని భారతదేశ సాంప్రదాయ వైద్య విధానాలైన ఆయుర్వేదం, పంచకర్మ, యోగా, ధ్యానం, మసాజ్, ఆక్యుపంచర్ మొదలగు వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని ఈ వైద్య విధానాన్ని అవలంభించి చక్కటి ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిశాంత్ కృష్ణవా, ఫార్మసిస్ట్ రజిత, స్వప్న మల్లు విజయ, భవాని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు గౌసుద్దీన్ చీరల పంపిణి

**కారేపల్లి, నవభూమి, అక్టోబర్29 :** దీపావళి కానుకగా బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ కారేపల్లిలో మహిళలకు చీరలను పంపిణి చేశారు. మంగళవారం బీసీ కాలనీలో పేద మహిళలు 50 మందికి చీరలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ కారేపల్లి గ్రామపంచాయతీలో ఎవరికి ఏకష్టమొచ్చిన తాను అండగా ఉంటానన్నారు. ప్రజాశీర్వాదం కావాలని దానికి ఎంత సేవకైనా సిద్ధమన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖలీలుల్లాఖాన్, సద్దాంహుస్సెన్, షేక్ ఫిరోజ్, గంగరబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని ట్రైకార్ సబ్సిడీ నిధులను విడుదల చేయాలి

■ తెలంగాణ గిరిజన సమాఖ్య నేతలు

**కొత్తగూడెం అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ను అమలు పరచాలని,. తెలంగాణ గిరిజన సమాఖ్య గిరిజన నేతలు కల్లూరి వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నియంత పాలను పారదోలి ప్రజా పాలన తీసుకురావడంలో రాష్ట్రంలోని ఆదివాసీ గిరిజనుల పాత్ర ముఖ్యమైనది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అయిన గిరిజనులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో ఆమెడ దూరంలో వెనుకబడి ఉన్నది . రాష్ట్రంలో ఆదివాసి గిరిజనుల పైన ఎక్కడో ఒక దగ్గర ప్రతిరోజు భౌతిక దాడీలు అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టాల్సినటువంటి ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసి అరికట్టాల్సినటువంటి అవసరం ఉంది. తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నిరసన ధర్నా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ఇన్చార్జి కల్లూరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్న కానీ నేటికీ గిరిజనులకు ఇచ్చినటువంటి హామీలు అమలు కావడం లేదు ముఖ్యంగా గిరిజన మంత్రిత్వ శాఖను కూడా ఇంకా ఏర్పాటు చేయలేదని, గిరిజన సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వారు అన్నారు రాష్ట్రంలో 2020 నుంచి నేటికీ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్నుండి 2017-



2018 నుంచి 2020 వరకు ఇవ్వాల్సినటువంటి 32122 లబ్ధిదారులకు రుణాలు దాదాపు 265 కోట్లు పెండింగ్లో ఉన్న సబ్సిడీని వెంటనే విడుదల చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలి. గత నాలుగు సంవత్సరాల నుంచి యాక్షన్ ప్లాన్లు ఇవ్వకపోగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నిరుద్యోగ యువతీ యువకులు నిరాశ నీస్పృహలకు లోన వుతున్నారు. వీటి పరిష్కారం కొరకు. ఈనెల అక్టోబరు 29వ తారీఖున రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరసనలు తెలియచేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సోంది కుటుంబరావు, గోవింద్, లక్ష్మయ్య, నగేష్, సత్యనారాయణ, చందర్, వెంకటేశ్వర్లు, శంకర్, నరేష్, శ్రీనివాస్, జానకిరామ్, విజయ్ రమేష్, శివాజీ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్ లైన్ పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

■ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

■ తాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**మధిర, నవభూమి, అక్టోబర్ 29:** వరదల కారణంగా దెబ్బతిన్న కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సంబంధిత



అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ వరదల కారణంగా దెబ్బతిన్న నేపథ్యంలో 31 గ్రామాలకు ప్రస్తుతం స్థానిక వనరుల నుంచి త్రాగునీరు అందుతుందని, వీరికి త్వరలోనే శుద్ధి చేసిన జలాలను సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కట్టలేరు మిషన్ భగీరథ పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తయ్యే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కు ఉప ముఖ్యమంత్రి సూచించారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ దగ్గర నీరు క్లియర్ కాగానే పునరుద్ధరణ పనులు రింగ్ బండ్ వేసి చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేశామని తెలిపారు. ప్రస్తుతం కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ పరిధిలోని 31 గ్రామాలకు స్థానిక వనరుల నుంచి నీటి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ సదా శివకుమార్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ వాణిశ్రీ, డీఈ వెంకటేశ్వర్లు శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్లు మణిశంకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావు మరణానికి కారకులైన వారిని తక్షణమే శిక్షించాలి

**చర్ల అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కలివేరు గ్రామంలో మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మహాజన స్వశిష్ట పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల తిరుపతి మాదిగ మాట్లాడుతూ భద్రాచల పట్టణంలోని తెలంగాణ టూరిజం హరిత హొటల్ నందు గత 12 సంవత్సరాలుగా రోజువారి కూలిగా పనిచేస్తున్న ఇసంపల్లి నరసింహారావు ను అగ్రవర్ణ కులానికి చెందిన బ్రాహ్మణ మహిళ మేనేజర్ తన కుల అహంకారంతో మానసిక ఒత్తిళ్లకు గురిచేసి, అతని మృతికి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమైందని అన్నారు. చట్టాన్ని పకడ్బందీగా అమలు అమలు పరచాల్సిన పోలీస్ యంత్రాంగం, అధికారులే కేసుల పట్ల అలసత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం వలన బాధితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. మాదిగ కార్మికుడి మృతికి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమని తెలిసినా కూడా పోలీసులు ఇప్పటివరకు అగ్రవర్ణ మేనేజర్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానం కలిగిస్తుందని అన్నారు. అగ్రవర్ణ మేనేజర్ మాదిగ కార్మికుడి మృతిని తప్పు దోవ పట్టించేందుకు తనకు



అనుకూలమైనటువంటి వ్యక్తులతో తప్పుడు ప్రకటనలు చేయిస్తూ మాదిగ కార్మికుడి మృతికి యాజమాన్యానికి సంబంధం లేదని తప్పుడు ప్రకటనలు చేయిస్తూ కేసుని తప్పుదోవ పట్టిస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మాదిగ కార్మికుడైన నర్సింహారావు మృతికి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమైన అగ్రవర్ణ బ్రాహ్మణ మహిళపై చట్టపరమైన చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మేనేజర్ ని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మృతి చెందిన నరసింహారావు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మజ్జురి సత్యనారాయణ, బాసిపోగు గంగయ్య, సుదుల వెంకటేశ్వర్లు, చెన్నం సాంబశివరావు, పుసా నర్సయ్య, పుసా గోపయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి: మంత్రి
- తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి



**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 29:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్య, వైద్యంలో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి కి చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కష్టపడితే ఫలితం ఉంటుందని, కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు, బాధలు పడి, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచిస్తారని, పిల్లలు, తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో, వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని, ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు. ప్రయివేటు లో చదివితే మంచి డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు. విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని, 10 వేల మందిని ఉపాధ్యాయులుగా నియామకం చేసిందన్నారు. ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగి ఉంటుందని, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్సిటీ ల ఏర్పాటు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం చేసుకున్నట్లు, ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకొనున్నట్లు తెలిపారు. మహేంద్రా ని చైర్మన్ గా నియమించుకొని, మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో బ్రాంచులు ఏర్పాటు చేసుకుంటున్నట్లు, రాబోయే రోజుల్లో పాలేరు లో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నారు. నియోజకవర్గం లోని 4 మండలాల్లో హైస్కూలు కు 2 లక్షల చొప్పున 8 లక్షలు సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు చేశారు. కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో 8, 9, 10, ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవత్సరం 4వ తరగతి చదివే బాలిక 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏం చేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిదని, ప్రతి హైస్కూల్ లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరి ఉండాలని, ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మంచి ఫ్యాకల్టీ, మెరుగైన బోధనతో సేవలందించి, విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయకుమారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**మధిర,నవభూమి, అక్టోబర్ 29:** రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర మండలం మాటూరులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 9 కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు రైతుల నుండి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు తాము పండించిన పత్తి పంట తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, పత్తి తేమ శాతంపై అవగాహన కల్పించి, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మద్దతు ధర కల్పించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ జగన్ భౌతిక కాయాన్ని సందర్శించిన ప్రముఖులు





**ఖమ్మంనగరం, నవభూమి, అక్టోబర్29:** ఖమ్మం నగరంలోని 3వ డివిజన్ కార్పోరేటర్ మలీదు జగన్ అకస్మికంగా మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య , నగర్సం మేయర్ధ పునుకొల్లు నీరజ లు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# భద్రాచలంలో మద్యం సిండికేట్: సేవాలాల్

**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఎమ్మార్పీ రేటును మించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని భద్రాచలం ఎక్సైజ్ ఎస్సై కు ఇచ్చారు. రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతూ భద్రాచలం ఎక్సైజ్ శాఖ పరిధిలోని మండలాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని వైన్ షాపుల గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పొడుస్తూ



వారు గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారన్నారు. సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్ బీర్ బాటిల్ పై సుమారు 50 నుండి 60 రూపాయల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారు మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి దళిత కూలీ నాలి వ్యవసాయ కార్మిక ఇతర సామాజిక వర్గాలప్రజలపై అధిక భారం పడుతుందని అన్నారు. భద్రాచలం ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న అన్ని మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అక్కడ 1/ 70 యాక్ట్ ,పీసా చట్టాలు అమలులో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా గ్రామపంచాయతీలలో ప్రతి మారు మూల ప్రాంతాలలో బెల్టు షాపుల ద్వారా నిరక్షరా శులయిన అమాయక గిరిజనులను ఆసరా చేసు కొని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయి స్తూ మోసం చేస్తున్నారని అన్నారు మారుమూల గ్రామాలలో సైతం అర్ధరాత్రి సమయాల్లో కూడా మద్యం దొరకడం వలన యువకులు అధికంగా మధ్యానికి బానిసలయ్యారన్నారు.

# దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- వ్యవసాయ ఆదాయంతో పాటు మరో ఆదాయ మార్గం కోసం ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు
- ప్రతి సభ్యురాలికి సబ్సిడీపై 2 పాడి పశువులు పంపిణీ
- ఇందిరా మహిళా డెయిరీ ద్వారా పాలతో నెలకు 25 కోట్ల సంపాదనకు అవకాశం
- ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క













**(తాళ్ళూరి అప్పారావు, నవభూమి ప్రతినిధి, మధిర)** దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర మండల కేంద్రం, సిరిపురంలో పర్యటించారు. సిరిపురంలో 26 కోట్ల అంచనా వ్యయంతో సిరిపురం నుండి నెమలి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్ట పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాతబడి శిథిలావస్థలో ఉన్న కళాశాల గదులను, లైబ్రరీ, ప్రిన్సిపాల్ రూం లలో వెళ్లి పరిశీలించి ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు ఫోన్ లో మాట్లాడి వెంటనే కళాశాలను సందర్శించి, కంప్లీట్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. మధిర రెడ్డి గార్డెన్స్ లో ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించి మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి మహిళల చేత పాల వ్యాపారం చేయించేందుకు ఇందిరా మహిళా డెయిరీ సంస్థను ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష నేడు నెరవేరుతుందని అన్నారు. గతంలో ఆహార ధాన్యాలు దొరకకపోవడం వల్ల దేశంలో కోట్ల మంది ప్రజలు ఆకలితో మరణించారని, దీనిని గమనించిన దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారని, ఆయన వేసిన పునాదులతో అనేక నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించు కున్నామని, దీని వల్ల నేడు మనకు సరిపోయే ఆహార ధాన్యలే కాకుండా ప్రపంచానికి ఎగుమతి చేసే స్థాయికి మన దేశం ఎదిగిందని అన్నారు. నాగార్జునసాగర్ బహుళ సార్థక ప్రాజెక్టు ద్వారా మధిర నియోజక వర్గం పరిసర ప్రాంతాల్లో ఆయకట్టు నీరు రావడం వల్ల పంటలు పండిస్తూ, పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. వ్యవసాయ ఆదాయానికి తోడు పాడి రైతుల ఆదాయం జత చేస్తే కుటుంబాలు మరింత నిలదొక్కుకుంటాయనే ఆలోచనతో ఇందిరా మహిళా మహిళా డెయిరీను 2013 లో రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతం పరిధిలో వ్యవసాయాధారిత జీవనం తప్ప మరో దారి లేదని, దీనిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నాగార్జునసాగర్ తో పాటు కట్టలేరుపై, మున్నేరుపై ఆనకట్ట నిర్మించుకొని సాధ్యమైనంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నామని, డ్రిప్ ఇరిగేషన్ కూడా తయారు చేసుకున్నా మని అన్నారు. మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టి సారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కుటుంబంలో తండ్రి వ్యవసాయం ద్వారా ఆదాయం సమకూరిస్తే, తల్లి పాడి పశువుల ద్వారా కొంత ఆదాయం సంపాదించి కుటుంబం మెరుగైన జీవనం సాగించేందుకు సహాయపడుతుందని, ఇటువంటి అనేక ఉదాహరణలు మనందరికీ తెలుసని అన్నారు. కుటుంబం దగ్గర డబ్బులు ఉంటే పిల్లలను మంచి చదువులు చదివిస్తారని, చదువు కున్న పిల్లలు కుటుంబాల స్థితిగతులను పూర్తిగా మారుస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్నె, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోవాలనే కలతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు కోసం 9.5 ఎకరాల స్థలం సేకరించి భూమి పూజ కూడా చేసామని, ప్రత్యేక రాష్ట్ర విభజన ఉద్యమాలు, గత ప్రభుత్వం మహిళల పట్ల ఆలోచన లేకుండా ఈ డెయిరీనీ పక్కన పడేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆపడంతో పాటు మహిళల 500 రూపాయల తినేసారని గతంలో తప్పుడు ప్రచారాలు కూడా చేశారని, మహిళలు ఇచ్చిన డిపాజిట్ సొమ్ము ఎవరు కొట్టేయకుండా జాగ్రత్తగా కాపు కాయడం జరిగిందని, నేడు దాదాపు 40 లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే మొదటి సమావేశం ఇందిరా మహిళా డెయిరీ పైనే నిర్వహించామని అన్నారు. 20 వేల మహిళలు ఇందిరా మహిళా డెయిరీలో సభ్యులుగా ఉన్నారని, వీరికి తల రెండు పాడి పశువులు అందిస్తామని, దీని ద్వారా రోజూ దాదాపు 2 లక్షల 40 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, నెలకు 25 కోట్లకు పైగా మహిళలు సంపాదించే అవకాశం ఉందని అన్నారు. పాలు మాత్రమే కాకుండా మజ్జిగ, నెయ్యి, వెన్నె, స్వీట్స్ అమ్మకాలు కూడా కలిపితే సంవత్సరానికి ఇందిరా మహిళా డెయిరీ టర్నోవర్ 500 కోట్లు దాటుతుందని అన్నారు. దేశం మొత్తం ఇందిర మహిళా డెయిరీ వైపు చూసేలా అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో ఉన్న బిడ్డ చదువుకోవాలని, కుటుంబ అవసరాల కోసం ఎవరి దిక్కు చూసే పరిస్థితి రావద్దని, ఇతరులకు సాయం చేసే దిశగా కుటుంబాలు ఎదగాలని, ఆ దిశగా ఇందిరా మహిళా డైరీ విజయం సాధించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ప్రజల ఆశీర్వాదంతో గత ప్రభుత్వం పెట్టిన ఆర్థిక ఇబ్బందులను సైతం అధిగమిస్తున్నా మని, గతంలో చేసిన అప్పుల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని, ఈ భారం అధికంగా ఉన్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని, దసరా నాడు బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ ను ప్రారంభించామని, దీపావళి సందర్భంగా ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరణ చేశామని అన్నారు. దేశంలో మరే డెయిరీ సాధించని లక్ష్యాలను ఇందిరా మహిళా డెయిరీ విజయాలు సాధించాలని, అమూల్ డైరీ, విజయ డెయిరీ, హెరిటేజ్ డెయిరీలను మించి మనం వ్యాపారం చేయాలని, ఆ రోజు కూడా వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీలో పాల ఉత్పత్తి నుంచి విక్రయం వరకు మహిళలే ఉండేలా కార్యాచరణ తయారు చేశామని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశామని, 5 మండలాల్లోనీ నిరుద్యోగ యువతకు పశువుల దాణా తయారీ, ప్యాకింగ్ సరఫరా యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. పశువులకు అవసరమైన దాన, పచ్చి గడ్డి ఇంటి దగ్గరికి వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉప ముఖ్యమంత్రి ఇందిరా మహిళా డెయిరీ గురించే మొదట మాట్లాడారని, వారి నిరంతర పర్యవేక్షణ ఫలితంగా 3 నెలల కాలంలో గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇంటిలో పాడి పశువుల కారణంగా ఆర్థికంగా నిలదొక్కు కోవడం, మన పిల్లలకు మెరుగైన చదువులు చదివించడం, మెరుగైన జీవనం సాగించడం సాధ్యమవుతుందని అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని 5 మండలాల్లోని అన్ని గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని, అవసరమైన యంత్రాలు ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ప్రతి పాల సేకరణ కేంద్రం నుండి మండల కేంద్రంలో ఉన్న బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ కు పాలు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, అవి పూర్తయిన తర్వాత ప్రతి మండలం నుంచి దాదాపు 5 వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని అన్నారు. 48 గంటల వ్యవధిలో పాడి రైతుల ఖాతాలలో నగదు బదిలీ జరిగేలా కార్యాచరణ తయారు చేస్తున్నామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇందిరా మహిళా డెయిరీ బ్రాండ్ పేరుతో పాలు విక్రయించేందుకు అవసరమైన ప్లాంట్ నిర్మాణానికి స్థలం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మండల స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని, త్వరలోనే రాష్ట్ర స్థాయి అధికారులు వచ్చి మహిళ డెయిరికి అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డీవో, సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, ఇందిరా మహిళా డెయిరీ చైర్మన్ అన్నపూర్ణ, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జెన్ కో ఇంటర్ ప్రాజెక్ట్ టోర్నమెంట్‌లో సత్తా చాటిన కేటీపీఎస్ ఉద్యోగులు



**పాల్వంచ టౌన్ అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 24 నుండి 26 వ తేదీ వరకు జూరాల లో నిర్వహించిన జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ కల్చరల్ మరియు క్యారమ్స్ టోర్నమెంట్ 2024 - 2025 నందు పాల్వంచ కెటిపిఎస్ 5, 6 దశల ఉద్యోగులు మరియు ఆర్టిజన్ కార్మికులు ప్రతిభ చూపి బహుమతులు సాధించిన సందర్భంగా కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు వారిని అభినందించారు. క్యారమ్స్ నందు రన్నరప్ మరియు కల్చరల్స్ గ్రూప్ డ్రామా లో 3వ బహుమతి సాధించారు. అదేవిధంగా ఫోల్క్ సింగింగ్ విభాగంలో ఆర్టిజన్ కార్మికుడు మసూద్ ప్రథమ బహుమతితో విన్నర్ గా నిలవడంతో పాటు, విచిత్ర వేషధారణ లో 2వ బహుమతి, మరియు బెస్ట్ ఎంటర్టైనర్ అవార్డు దక్కించుకున్నారు. అదేవిధంగా మరో ఆర్టిజన్ కార్మికుడు రమేష్ బెస్ట్ విలన్ కేటగిరీలో బహుమతి దక్కగా, విచిత్ర వేషధారణ లో 3వ బహుమతి అందుకున్నారు. ఏకపాత్రాభినయం లో వీరు మోహన్ రావు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ 5, 6 దశల ఎస్ ఈ లు ధర్మారావు, సత్యనారాయణ, కెటిపిఎస్ స్పోర్ట్స్ సెక్రటరీ వీరాస్వామి తో పాటు కల్చరల్ టీం వీరు మోహన్ రావు, మసూద్, రమేష్, క్రిష్ణా, రాములు, శారద, క్యారమ్ టీం చంద్రశేఖర్, శ్రీను, సునీల్ రెడ్డి, చంద్రమోహన్, నంత తదితరులు పాల్గొన్నారు.

# లోన్ల పేరుతో అమాయకులకు కుచ్చు టోపీ

## రూ.4 నుంచి 5 లక్షల వరకు చేతి వాటం

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన





**బూర్గంపాడు అక్టోబర్ 29 నవభూమి:** మండల పరిధిలో రుణాల పేరుతో అమాయక గిరిజన, హరిజన, ప్రజలను నిలువు దోపిడి చేశారు. వివరాల్లోకి వెళ్తే ముసలమడుగు గ్రామానికి చెందిన కొంత మంది మహిళల దగ్గరకు ఆశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన బొడ్డు శ్రీకాంత్ అనే వ్యక్తి వెళ్లి వారికి మనిషికి 3000 వేల రూపాయలు ముందుగా చెల్లిస్తే 2లక్షల రూపాయలు రుణంగా ఇస్తామని నమ్మబలికి గ్రూపుల వారికి మొత్తం రుణం ఇస్తామని తెలిపాడు, నీరు పేదలు, అల్పాజీవులు, ఆశావాదులు ఆయన మాయలో పడి మోస పోయామని గ్రహించారు. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. కేవలం ఒక్క ముసలమడుగులో కాక లక్ష్మీపురం సారపాక గాంధీనగర్ లో కూడా ఈ దందా జరిగినట్టు సమాచారం కావున తక్షణమే దందా ఎనక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు కనిపెట్టి బాధితులకి న్యాయం చేయాలని మండల వాసులు కోరుతున్నారు కోరుతున్నారు

# స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేంత వరకూ పోరాడతాం

## ■ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాంచరణ్






**ములకలపల్లి అక్టోబర్ 29 నవభూమి:** ములకలపల్లి మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ములకలపల్లి మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి పుల్లరావు కు విద్యారంగ సమస్యల మీద వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ,పీజీ, ఇంటర్మీడియట్, పారామెడికల్ కళాశాల యాజమాన్యాలు స్వయంగా కళాశాల బంద్ పెట్టి ఆందోళన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు.పేద మధ్యతరగత విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు.ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని పై చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ రాలేదు ఫీజ రియంబర్స్మెంట్ రాలేదు ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకోవాలని చెప్పేసి యాజమాన్యాలు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు విద్యార్థులకు ఇబ్బందులు పెట్టడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి కుటుంబాల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడ గట్టి బలమైన ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలోకి తీసుకు వచ్చాము

## ■ డిప్యూటీ సీఎం భట్టి







**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 29 :** గత తెలంగాణ ప్రభుత్వ పరిపాలన వైఫల్యంతో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుతు శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం మండలంలో 9 కోట్ల35 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,భూమి పూజ కార్యక్రమాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చేశారు.మొలుగు మాడు నుండి నాగవర పాడు వరకు రెండు కోట్ల డెబ్బై ఐదు లక్షల అంచనతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు,చొప్పకట్లపాలెం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు 3 కోట్ల 40 లక్షల అంచనతో నిర్మి%శీ%చనున్న నూతన బిటి రోడ్డుపను లకు,మామునూరు నుండి రాజుల దేవరపాడు వరకు 90 లక్షల అంచనతో నిర్మించనున్న నూతన బిటి రోడ్డు పనులకు, మామునూరు వయా లక్ష్మీపురం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు 2 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మి%శీ%చనున్న నూతన బిటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం చొప్పకట్లపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి లేక వెనుకబడి పోయామని పది సంవత్సరాల అభివృద్ధితోపాటు రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎక్కడ ఉన్నా ప్రతిరోజు మధిర అభివృద్ధిపై సమీక్ష చేస్తానని తెలిపారు.నాకు మొదటి నుండి అండగా ఉన్న మండలం ఎర్రుపాలెం మండలం అని అన్నారు. ప్రతి పైసా ప్రజల కోసం ప్రణాళిక బద్ధంగా ఖర్చు పెడతామన్నారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఒకేసారి 18 వేల కోట్లు రైతుల ఖాతాలో పంట రుణమాఫీ కింద జమ చేశామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు గ్రామ సభలు నిర్వహించి ఐదు లక్షలతో ప్రతి ఒక్కరికి ఇంటిని నిర్మిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇళ్లు నిర్మిస్తామన్నారు. మనందరి కల ఇందిరా డైరీ లోగోను ఈరోజు మధిరలో ఆవిష్కరించుకున్నామని తెలియజేశారు.డ్వాక్రా మహిళలకు పాడిగేదలు ఇప్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద, ఎంపీడీవో బి సురేందర్, ఎంపీఒ శ్రీలక్ష్మి,ఎస్సై వెంకటేష్,వివిధ శాఖల అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర రావు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,బీసీ సెల్ అధ్యక్షుడు వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,శీలం ప్రతాపరెడ్డి, బండారు నరసింహారావు, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, వేజెండ్ల సాయికుమార్, యరమల వెంకటరెడ్డి, శీలం శ్రీనివాస రెడ్డి, యరమల పూర్ణచంద్ర రెడ్డి,మాజీ ఎంపీపీ దేవర కొండ శిరీష,మండల మహిళ అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, శీలం ఉమామహేశ్వరి, అనురాధ, పసుపులేటి వెంకట నారాయణ, రత్నాలరెడ్డి, సామినేని హనుమంత రావు,షేక్ జానీ భాష, ఇస్మాయిల్, అనుమోలు కృష్ణారావు, జంగా పుల్లా రెడ్డి, శీలం అక్కిరెడ్డి, రామిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, పోతురాజు కొండ,క్లస్టర్ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాం

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ




**చర్ల అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇటీవల కాలంలోనే ఇద్దరు జర్నలిస్టులపై జరిగిన దాడుల పట్ల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మంగళవారం తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలకు ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభం అని పేరొచ్చిందంటే ఆ పేరు ఊరికే రాలేదని అది గాలికి ఊడిపడ్డ పేరుకాదని ఎవరో దయతలిచి ఇచ్చింది అంతకంటేకాదని చరిత్రలో పత్రికలు నిర్వహించినటువంటి అమోఘమైన, స్లాగనీయమైనటువంటి,పాత్రవల్ల వచ్చిన గొప్పతనమని ఆ కిర్తే గతంలో పత్రికలు నిర్వహించినటువంటి పాత్ర సాధించిపెట్టిందని వారు అన్నారు. చరిత్రలో పత్రికలు ప్రజలను చైతన్యపరిచాయని, వాళ్ళను కదిలించి సంఘటిత పరిచాయని,ప్రజలకు మేలు జరిగే పనులలో పత్రికలు మమేకం అయ్యాయని వారు తెలిపారు. అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు మధ్య వారధిగా వుంటూ ప్రజాసమస్యల పరిష్కరంకై తన వంతు కృషి చేసేవాడే విలేకరి అని అన్నారు. అలాంటి గౌరవ బాధ్యతలో ఉన్నటువంటి విలేకరులు చర్ల లో కొనసాగుతున్న గంజాయి మీద, గుడుంబా మీద నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసినటువంటి సమయాల్లో కొంతమంది గుర్తు తెలియని దుండగులు దాడులకు పాల్పడం దుర్మార్గం అని ప్రజాపందా పార్టీ భావిస్తుందని అన్నారు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తక్షణమే మరలా ఇలాంటిసంఘటనలుపునరావృతం కాకుండా సమందిత అధికారులు దాడికి పాల్పడ్డ దుండగులను గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని తద్వారా మీడియా మిత్రులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. జర్నలిస్టు మిత్రులని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. జర్నలిస్టులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగి ఇలాంటి దుర్మార్గులకు కచ్చితంగా బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.

# పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## స్వామినాథన్ కమీషన్ సిపార్స్‌లు అమలు చేయాలి

**కారేపల్లి, నవభూమి, అక్టోబర్29:** రైతు పండిరచిన అన్ని పంటలకు స్వామినాథన్ కమిట సిఫార్స్‌లకు అనుగుణంగా ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రగతి శీల రైతు సంఘం జిల్లా నాయకులు గుగులోత్ తేజానాయక్ డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కారేపల్లి డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తేజానాయక్ మాట్లాడుతూ పంటలు రైతుల చేతి వచ్చే సమయంలో ధరలు దిగజారి పోతున్నాయని, రైతు చేతుల నుండి పంట వెళ్లగానే ధరలకు రెక్కలు వస్తున్నాయన్నారు. రైతులను దళారుల నుండికాపాడటానికి ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సన్నాలతో పాటు దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. ఈ ఏడాది అతివృష్టితో పంటల దిగుబడి తగ్గిందన్నారు. రైతుభరోసా రాకా రైతులు పెట్టుపబడికి అప్పులు తెచ్చి పెట్టారన్నారు. రైతు భరోసా రాక, రుణమాఫీ కాక రైతులు అవస్థలు పడుతున్నారని రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెంటనే రైతు భరోసా విడుదల చేయాలని, మాఫీ రాని 65 శాతం మంది రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంగం నాయకులు రావుల నాగేశ్వరరావు, వడ్డే వెంకటేశ్వర్లు, పులకాని సత్తిరెడ్డి, బాలునాయక్, దారావత్ సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాం

## ■ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ

**చర్ల అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇటీవల కాలంలోనే ఇద్దరు జర్నలిస్టులపై జరిగిన దాడుల పట్ల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మంగళవారం తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలకు ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభం అని పేరొచ్చిందంటే ఆ పేరు ఊరికే రాలేదని అది గాలికి ఊడిపడ్డ పేరుకాదని ఎవరో దయతలిచి ఇచ్చింది అంతకంటేకాదని చరిత్రలో పత్రికలు నిర్వహించినటువంటి అమోఘమైన, స్లాగనీయమైనటువంటి,పాత్రవల్ల వచ్చిన గొప్పతనమని ఆ కిర్తే గతంలో పత్రికలు నిర్వహించినటువంటి పాత్ర సాధించిపెట్టిందని వారు అన్నారు. చరిత్రలో పత్రికలు ప్రజలనుచైతన్యపరిచాయని,వాళ్ళను కదిలించి సంఘటిత పరిచాయని, ప్రజలకు మేలు జరిగే పనులలో పత్రికలు మమేకం అయ్యాయని వారు తెలిపారు. అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు మధ్య వారధిగా వుంటూ ప్రజాసమస్యల పరిష్కరంకై తన వంతు కృషి చేసేవాడే విలేకరి అని అన్నారు. అలాంటి గౌరవ బాధ్యతలో ఉన్నటువంటి విలేకరులు చర్ల లో కొనసాగుతున్న గంజాయి మీద, గుడుంబా మీద నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసినటువంటి సమయాల్లో కొంతమంది గుర్తు తెలియని దుండగులు దాడులకు పాల్పడం



దుర్మార్గం అని ప్రజాపందా పార్టీ భావిస్తుందని అన్నారు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తక్షణమే మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమందిత అధికారులు దాడికి పాల్పడ్డ దుండగులను గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని తద్వారా మీడియా మిత్రులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. జర్నలిస్టు మిత్రులని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. జర్నలిస్టులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగి ఇలాంటి దుర్మార్గులకు కచ్చితంగా బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.

# జాతీయ ఆయుర్వేదిక్ దినోత్సవం

## ■ ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవాలు

**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** జాతీయ ఆయుర్వేదిక్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ధన్వంతరి జయంతి ఉత్సవాలను మండల ఆయుర్వేదిక్ ప్రభుత్వ వైద్యురాలు. గడి పెల్లి విజయశ్రీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఆయుర్వేదిక వైద్యంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు విజయ శ్రీ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ప్రాచీన వైద్య శాస్త్రం అని, ఆ వైద్యశాస్త్రంలో ఆరోగ్య జీవన విధానం గురించి, యోగాసనాల గురించి వివరంగా పొందపరిచారని తెలిపారు. వాటిని మానవులు ప్రజలు ప్రధానంగా విద్యార్థిని విద్యార్థులు జీవన విధానంలో ఒక భాగంగా ఆచరించిన రోజు మానవులంతా ఆరోగ్యంగా ఉంటారని, ఆయురారోగ్యాలతో ఉంటామని తెలిపారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవం జరుపుకోవాలని అన్నారు. రాబోయే కాలంలోప్రజలందరికీ ఆయుర్వేద వైద్యశాస్త్రం, ఆయుర్వేద వైద్యం మరింత చెరువు కానున్నదని వైద్యురాలు విజయశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ, వైద్య సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.












# టీడీపీ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ల నియామకం

## ■ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ గా కట్టా వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి - నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 29:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకై తెలంగాణ రాష్ట్రంలోని పార్లమెంటు స్థానాలకు అడ్ హాక్ కమిటీ కన్వీనర్ లను నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పోలిట్ బ్యూరో సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు నియమించారు.



హైదరాబాద్ పార్లమెంట్ మినహా మిగతా 16 స్థానాలకు కన్వీనర్లను నియమించారు. టిఎన్టియుసిలో రాష్ట్రస్థాయి బాధ్యతలు నిర్వహించి శేరిలింగంపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా కొనసాగుతున్న సీనియర్ నాయకుడు కట్టా వెంకటేష్ గౌడ్ ను చేవెళ్ల పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలకు పైగా పార్టీ కోసం వివిధ హోదాల్లో పనిచేస్తున్న తన సేవలను గుర్తించి ఈ అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పార్టీ సభ్యత్వ నమోదు కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## కేఓసి టిప్పర్ డ్రైవర్ల చర్చలు సఫలం

### కుదిరిన వేతన ఒప్పందం - టియుసిఐ






**ఇల్లెందు అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి నుంచి టిప్పర్ల ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతన ఒప్పందం జరిగింది. మంగళవారం వేతన ఒప్పందంపై ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చర్చలు జరిగాయి. ఈ చర్చలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) టిప్పర్ అసోసియేషన్ యాజమాన్యంతో చర్చలు జరిగాయి. ఈ చర్చలలో కార్మికుల వేతనాలు, 550, రూపాయలు ఉండగా 60 రూపాయలు పెంచి 610, రూపాయలు డ్రైవరు రోజు జీతంకు ఒప్పందం కుదిరింది. బేటాలు ట్రిప్ మాములు షెడ్డు బేటా, కలిపి రోజు జీతం మీద ఇప్పుడు అదనంగా మాస్టర్ కు అన్నీ కలిపి 110 రూపాయలు పెరిగినాయి. గతంలో ఎన్నటి లేని విధంగా కేఓసిలో ఈసారి జీతం పెరుగుదల కానివ్వండి ఇతర అలయన్స్ కానివ్వండి సమ్మెలు లేకుండా పలుదపాలు చర్చలు లేకుండా మొదటి దశ చర్చల్లోనే ఈ ఒప్పందం మంచి ఒప్పందమని డ్రైవర్లు అభిప్రాయం పనిచేశారు. ఈ చర్చలలో టిప్పర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కోరం సురేందర్, అధ్యక్షులు, ఎన్ నరసింహారావు, బాడీ లారీ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మౌలానా కార్యదర్శి వెంకట్, బాలకృష్ణ రవి మోహన్ యూనియన్ ప్రతినిధులు టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటార్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా నాయకులు రేస్ బోస్, వేముల గురునాథం, డ్రైవర్ యూనియన్ నాయకులు మధార్, చింటూ వీరభద్రం రాజేష్, రాజా, ఈసం చంటి, తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

## చేనేత జౌళి శాఖపై మంత్రి తుమ్మల సమీక్ష

**హైదరాబాద్, అక్టోబర్ 29, నవభూమి ప్రతినిధి–** వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఇప్పటి వరకు %ు+జూ%కి వచ్చిన ఆర్డర్లు వాటి పురోగతి పై సమీక్ష. ప్రభుత్వ శాఖలకు, కార్పొరేషన్లకు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమగు వస్త్రాన్ని తప్పనిసరిగా టెస్కో ద్వారా కొనుగోలు చేయాలి మంత్రి తుమ్మల.

# విద్యార్థులను ఆకట్టుకున్న ఓపెన్ హౌస్

### ■ అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్

**ఖమ్మం (క్రైం), నవభూమి, అక్టోబర్ 29:** "ఓపెన్ హౌస్" విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవములలో భాగంగా ( ఫ్లాగ్ డే ) పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ ప్రారంభించి మాట్లాడారు. పోలీసులు వినియోగించే ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించారు. ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, శ్రమించే తీరు, పనివిధానం, తదితరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘిక శక్తులు, సంఘ విద్రోహశక్తులు గుమిగూడి అల్లర్లకు పాల్పడే సందర్భాల్లో నివారించేందుకు ఉపయోగించే వివిధ అత్యాధునిక ఆయుధాలు వాటి పనితీరు, టియర్ గ్యాస్ షెల్, వైర్లెస్సెట్, బాడీవోర్న్ కెమెరాలు, బాంబు డిస్పోజబుల్ సిబ్బంది వినియోగించే పరికరాలు, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్, సమాచారం కోసం ఉపయోగించే మ్యాన్ప్యాక్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యల సందర్భంలో పోలీసు జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, 303తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 9 ఎంఎం పిస్టల్, కార్బైన్,ఎంపీ-5కే సబ్మెషిన్ గన్, 0.22 రైఫిల్, 5.56 ఎంఎం ఇన్సాస్, 762ఎంఎం ఏకే 47, టియర్ గ్యాస్ గన్ ఆయుధాల పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఆర్ ఐ కామరాజు, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.













# రాజీవ్ లింక్ కెనాల్ భూ నిర్వాసితులతో అధికారుల సమావేశం

**జూలురుపాడు,అక్టోబర్ 29 (నవభూమి ప్రతినిధి)** గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్య మంత్రి కే సీ ఆర్ నేతృత్వంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబబాద్ జిల్లా లలో సాగునీటి కోసం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ప్రాజెక్ట్ పనులు అసంపూర్తి వున్నాయి.తదుపరి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రజా పాలన అధికారంలోకి వచ్చాక సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పై సమీక్షించారు. మొత్తం ప్రాజెక్ట్ పూర్తి కావడానికి కనుచూపు మేరలో అవకాశం లేదు.ప్రాజెక్ట్ ను ఉపయోగంలోకి తేవడానికి జూలురుపాడు మండలం వినోబా నగర్ వద్ద మెయిన్ కెనాల్ నుంచి ఏన్కూర్ వద్ద నాగార్జున సాగర్ కాలువ కు అనుసంధానం చేసి సాగర్ ఆయకట్టు స్థిరీకరించడానికి రాజీవ్ లింక్ కెనాల్ పేరుతో 100 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు చేసి పనులు ప్రారంభించి ఆగస్ట్ 15వ తేదీన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పూసుగూడెం లిఫ్ట్ పంప్ హౌజ్ నుంచి నీటిని విడుదల చేశారు.రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం లో భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుండ హామీ ఇచ్చి పనులు కొనసాగిస్తున్నారు.మంగళ వారం మండల కేంద్రంలో



భూ నిర్వాసితుల తో నష్ట పరిహారం చెల్లింపులకు సంబంధించి రెవెన్యూ,నీటి పారుదల శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు.సుమారు 28.07 ఎకరాలు భూమి 31మంది రైతులకు సంబంధించినది. 1.07 ఎకరాల అటవీ భూమి మొత్తం సుమారు ముప్పై ఎకరాలు కోల్పోయారు. ప్రభుత్వం రైతులకు



నష్ట పరిహారంగా ఒక ఎకరానికి13 లక్షల 50 వేలు ఇస్తామని ప్రకటించింది. భూ నిర్వాసితుల ఎకరానికి 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల విజ్ఞప్తిని ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య,డిటి భరణి బాబు,సీతారామ ఇరిగేషన్ ప్రాజెక్టు డిఈ చంద్రశేఖర్,జేఈ సాగర్,ఎఫ్ ఆర్ వో ప్రసాద్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల్లారా..
# జనజీవన స్రవంతిలోకి రండి

## తెలంగాణ, చత్తీస్గడ్ పోలీసుల పిలుపు
## సుక్మా జిల్లాలో 19 మంది మావోయిస్టులు అరెస్టు



**చర్ల అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాల్లో మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు. తలుగుతున్నాయి. ప్రస్తుతం జగిర్గొండ పీఎస్ పరిధిలో సుమారు 14 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా జట్టి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఐదుగురి మావోయిస్టులని అదుపులోకి తీసుకున్నారు.

వీరిలో ముగ్గురిపై ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున రివార్డు ఉన్నట్టు ఎస్పీ కిరణ్ చౌహాన్ తెలిపారు. వరుస ఎన్కౌంటర్లతో దండకారణ్యం దద్దరిల్లుతుంది. మావోయిస్టులు ఏ ప్రాంతంలో ఉన్నా గాని పోలీసులు డేగ కన్నుతో కనిపెడుతున్నారు. కేంద్ర బలగాలు ఒకపక్క, స్టేట్ పోలీస్ మరోపక్క సుమారు ఈ ఆపరేషన్లో 201 బెటాలియన్, 150వ బెటాలియన్, కోబ్రా కమాండోలు సంయుక్త ఆపరేషన్ చేసి విజయం సాధించారు. చత్తీస్గడ్ పోలీసులు హర్షం వ్యక్తం చేశారు.

నక్సల్స్ ఏ రాష్ట్రం నుండి వచ్చిన ఎక్కడ ఉన్న పోలీసుల వద్దకు వెళ్లి లొంగి పోవాల్సిందిగా జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని ఆదివాసీలను ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి విధ్వంసాలకు దారి తీసే ప్రయత్నం మానుకోవాలని, ఇకనైనా మావోయిస్టులు తగు ఆలోచన చేసుకొని జనజీవన స్రవంతిలో కి రావాలని, వారికి పూర్తిగా ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చౌహాన్ తెలియజేశారు. చతిస్గడ్, తెలంగాణ ఒరిస్సా ప్రజలు ఎవ్వరు మావోయిస్టులకు సహకరించొద్దని సహకరిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 201 బెటాలియన్ పోలీస్ కోబ్రా కమాండో పోలీస్ 150 సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




## జాతీయ ఆయుర్వేదిక్ దినోత్సవం
### ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవాలు

**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** జాతీయ ఆయుర్వేదిక్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ధన్వంతరి జయంతి ఉత్సవాలను మండల ఆయుర్వేదిక్ ప్రభుత్వ వైద్యురాలు. గడి పెళ్లి విజయశ్రీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఆయుర్వేదిక వైద్యంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు విజయ శ్రీ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ప్రాచీన వైద్య శాస్త్రం అని, ఆ వైద్యశాస్త్రంలో ఆరోగ్య జీవన విధానం గురించి, యోగాసనాల గురించి వివరంగా పొందపరిచారని తెలిపారు. వాటిని మానవులు ప్రజలు ప్రధానంగా విద్యార్థిని విద్యార్థులు జీవన విధానంలో ఒక భాగంగా ఆచరించిన రోజు మానవులంతా ఆరోగ్యంగా ఉంటారని, ఆయురారోగ్యాలతో ఉంటామని తెలిపారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవం జరుపుకోవాలని అన్నారు. రాబోయే కాలంలోప్రజలందరికీ ఆయుర్వేద వైద్యశాస్త్రం, ఆయుర్వేద వైద్యం మరింత చెరువు కానున్నదని వైద్యురాలు విజయశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ, వైద్య సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.







# కేఓసిటిప్పర్ డ్రైవర్ల చర్చలు సఫలం




**ఇల్లెందు అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి నుంచి టిప్పర్ల ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతన ఒప్పందం జరిగింది. మంగళవారం వేతన ఒప్పందంపై ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చర్చలు జరిగాయి. ఈ చర్చలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) టిప్పర్ అసోసియేషన్ యాజమాన్యంతో చర్చలు జరిగాయి.

ఈ చర్చలలో కార్మికుల వేతనాలు, 550, రూపాయలు ఉండగా 60 రూపాయలు పెంచి 610, రూపాయలు డ్రైవరు రోజు జీతంకు ఒప్పందం కుదిరింది. బేటాలు ట్రిప్ మాములు షెడ్డు బేటా, కలిపి రోజు జీతం మీద ఇప్పుడు అదనంగా మాస్టర్ కు అన్నీ కలిపి 110 రూపాయలు పెరిగినాయి. గతంలో ఎన్నటి లేని విధంగా కేఓసిలో ఈసారి జీతం పెరుగుదల కానివ్వండి ఇతర ఆలయన్స్ కానివ్వండి సమ్మెలు లేకుండా పలుదపాలు చర్చలు లేకుండా మొదటి దశ చర్చల్లోనే ఈ ఒప్పందం మంచి ఒప్పందమని డ్రైవర్లు అభిప్రాయం పనిచేశారు. ఈ చర్చలలో టిప్పర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కోరం సురేందర్, అధ్యక్షులు, ఎన్ నరసింహారావు, బాడీ లారీ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మౌలానా కార్యదర్శి వెంకట్, బాలకృష్ణ రవి మోహన్ యూనియన్ ప్రతినిధులు టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటార్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా నాయకులు రేస్ బోస్, వేముల గురునాథం, డ్రైవర్ యూనియన్ నాయకులు మధార్, చింటూ వీరభద్రం రాజేష్, రాజా, ఈసం చంటి, తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులను ఖండిస్తున్నాం

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ



**చర్ల అక్టోబర్ 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇటీవల కాలంలోనే ఇద్దరు జర్నలిస్టులపై జరిగిన దాడుల పట్ల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మంగళవారం తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలకు ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభం అని పేరొచ్చిందంటే ఆ పేరు ఊరికే రాలేదని అది గాలికి ఊడిపడ్డ పేరుకాదని ఎవరో దయతలిచి ఇచ్చింది అంతకంటేకాదని చరిత్రలో పత్రికలు నిర్వహించినటువంటి అమోఘమైన, స్లాగనీయమైనటువంటి,పాత్రవల్ల వచ్చిన గొప్పతనమని ఆ కిర్తే గతంలో పత్రికలు నిర్వహించినటువంటి పాత్ర సాధించిపెట్టిందని వారు అన్నారు. చరిత్రలో పత్రికలు ప్రజలనుచైతన్యపరిచాయని,వాళ్ళను కదిలించి సంఘటిత పరిచాయని,ప్రజలకు మేలు జరిగే పనులలో పత్రికలు మమేకం అయ్యాయని వారు తెలిపారు. అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు మధ్య వారధిగా వుంటూ ప్రజాసమస్యల పరిష్కరంకై తన వంతు కృషి చేసేవాడే విలేకరి అని అన్నారు. అలాంటి గౌరవ బాధ్యతలో ఉన్నటువంటి విలేకరులు చర్ల లో కొనసాగుతున్న గంజాయి మీద, గుడుంబా మీద నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసినటువంటి సమయాల్లో కొంతమంది గుర్తు తెలియని దుండగులు దాడులకు పాల్పడం దుర్మార్గం అని ప్రజాపందా పార్టీ భావిస్తుందని అన్నారు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తక్షణమే మరలా ఇలాంటిసంఘటనలుపునరావృతం కాకుండా సమందిత అధికారులు దాడికి పాల్పడ్డ దుండగులను గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని తద్వారా మీడియా మిత్రులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. జర్నలిస్టు మిత్రులని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. జర్నలిస్టులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగి ఇలాంటి దుర్మార్గులకు కచ్చితంగా బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.